ఇంద్రకీలాద్రిపై శాకాంబరీ ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ (విజయవాడ)

శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శ్రీ అమ్మవారి శాకాంబరీ దేవి ఉత్సవములు శుక్రవారం ప్రారంభమయ్యాయి. శాకాంబరీ దేవి ఉత్సవాలు మొదటి రోజు సందర్భంగా ఆకుకూరలు, కూరగాయలతో దేవస్థానం ప్రాంగణాన్ని, అమ్మవారిని, ఉపాలయములలోని దేవతామూర్తులను, ఉత్సవ మూర్తులను అలంకరించారు. ఈ నెల 21వ తేదీ వరకూ మూడురోజుల పాటు దేవస్థానంలో అంగరంగ వైభవముగా ఈ ఉత్సవాలు జరుగుతాయని ఆలయ కార్యనిర్వహణాధికారి కెఎస్ రామారావు తెలిపారు. అలంకరణ నిమిత్తం పెద్ద మొత్తంలో ఆకుకూరలు, కాయగూరలను దాతలు, సందర్శకులు విరాళంగా అందజేశారని చెప్పారు. సకాలములో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు, రైతులు సుఖ- సంతోషాలతో జీవించేందుకు శాకాంబరీ దేవి ఉత్సవాలు నిర్వహించడం ఆచారంగా వస్తోందని వివరించారు. ఉత్సవాల సందర్భంగా పెద్ద సంఖ్యలో యాత్రికులు దర్శించుకున్నారని తెలిపారు. యాత్రికులకు కదంబం ప్రసాదాన్ని ఇఒ రామారావు పంపిణీ చేశారు.

పరిష్కారానికి నోచని సమస్యలు

- గంధం చంద్రుడుకు క్లాప్ డ్రైవర్ల వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో విధులు నిర్వహిస్తున్న క్లాప్ డ్రైవర్లు కనీస వేతనాలకు నోచుకోవడం లేదని, తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారం ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కె నాగభూషణ్, కె ఉమామహేశ్వరరావు, ఎస్ జ్యోతిర్మయి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎమ్‌డి గంధం చంద్రుడును కలిసి వినతిపత్రం అందజేశారు. క్లాప్ డ్రైవర్లు కనీస వేతనాలకు నోచుకోకపోవడమే కాకుండా కాంట్రాక్టర్లు చెల్లిస్తున్న అరకొర వేతనాలు కూడా ప్రతినెలా చెల్లించడం లేదని పేర్కొన్నారు. బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రతినెలా ఐదో తేదీలోపు వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. గత 17 రోజుల సమ్మెకాలం వేతనం చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇపిఎఫ్, ఇఎస్ఐ వాటా నిధులను సకాలంలో చెల్లించాలని, ఖాతాల వివరాలు క్లాప్ డ్రైవర్లకు అందించాలని అన్నారు. చట్టబద్ధమైన వారాంతపు సెలవులు, క్యాజువల్ లీవ్స్ జాతీయ పండగ సెలవులు అమలు చేయాలని, మున్సిపల్ కార్మికులకు అమలవుతున్న విధంగా క్లాప్ డ్రైవర్లకూ యూనిఫామ్, చెప్పులు, సబ్బులు, నూనెలు, టవల్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

స్వామినాథన్ సిఫారసులు అమలు చేయండి

- వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్ల విధానం రద్దు చేయాలి
- ఎంపి కేశినేని శివనాథ్‌కు ఎపి రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి విజ్ఞప్తి

ఎంపి కేశినేని శివనాథ్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి నేతలు

ప్రజాశక్తి - విజయవాడ

రైతులు పండించిన అన్ని పంటలకు స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని, వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్ల విధానం రద్దు చేయాలని కోరుతూ విజయవాడ ఎపి కేశినేని శివనాథ్ (చిన్ని)కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు నేతత్వంలో పలు రైతు సంఘాల రాష్ట్ర నేతలు శుక్రవారం ఎంపి శివనాథ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వడ్డే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలను నిలుపుదల చేయాలని, రైతులు పండించిన పంటలకు వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులపై 50 శాతం అదనంగా కలిపి మద్దతు ధరలు నిర్ణయించాలని, వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్ల విధానం రద్దు చేయాలని కోరారు. విద్యుత్ ప్రయివేటీకరణ చట్టం 2022 రద్దు చేయాలని, వ్యవసాయ సంబంధిత ఉపకరణాలైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, విద్యుత్, పెట్రోల్ ఉత్పత్తులు, ట్రాక్టర్లు సంబంధిత వాహనాలపై జిఎస్‌టి రద్దు చేయాలని, రైతు అనుకూలమైన భూసేకరణ చట్టం 2013 అమలు చేసేటప్పుడు ప్రతి సంవత్సరం పెరిగే భూమి ధరలను పరిగణనలోకి తీసుకుని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులు, వ్యవసాయ కార్మికులకు ఒకేసారి రుణ విముక్తి కలిగించాలని, 2020-21లో ఢిల్లీలో రైతుల ఉద్యమం సందర్భంగా చనిపోయిన 736 మంది రైతుల జ్ఞాపకార్థం స్మారక స్థూపం ఏర్పాటు చేయాలని, ఆ పోరాటంలో రైతులపై పెట్టిన కేసులను కేంద్రం ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎంపి కేశినేని స్పందిస్తూ... సమన్వయ సమితి ఇచ్చిన డిమాండ్లను పార్లమెంటు దృష్టికి, కేంద్ర వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకష్ణారావు, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర, కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావర ప్రసాద్, ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు, సింహాద్రి ఝాన్సీ, ఎం.యలమందారావు, మరీదు ప్రసాదబాబు, పి.వి.ఆంజనేయులు, కాసాని గణేష్ బాబు, చల్లపల్లి విజయ, కోగంటి కోటయ్య పాల్గొన్నారు.

ఎన్‌డిఎ అవినీతికి పరాకాష్ట ఐఎఎస్‌ల వేలం

- రాష్ట్ర అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశంలో ఎన్‌డిఎ ప్రభుత్వంలో అవినీతి రాజ్యమేలుతోందని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రమైన మహారాష్ట్రలో ఐఎఎస్ అధికారుల పోస్టింగుల కోసం మంత్రులు రూ.ఐదు కోట్లతో వేలం నిర్వహించడం సిగ్గుచేటని, ఇది ఎన్‌డిఎ అవినీతికి పరాకాష్ట అని అన్నారు. శుక్రవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం వచ్చాక సామాన్యులు జీవించలేని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. నిరుద్యోగం, ధరల స్థిరీకరణ అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నుంచి ఉపాధి వెతుక్కుంటూ రోజూ వేలాదిమంది వలస పోతున్నారని అన్నారు. కుప్పం నుంచి కర్ణాటకకు వెళ్లే రైళ్లన్నీ వలస కార్మికులతో నిండుతున్నాయన్నారు. ఇప్పటివరకు పోలవరం నిర్వాసితులకు ఎంత ఖర్చు చేశారో చెప్పాలన్నారు. రాష్ట్రంలో 2004 నుంచి 2024 మధ్య కాలంలో పోలవరం ప్రాజెక్టుకు ఎన్ని వేల కోట్లు ఖర్చు చేశారు? నిర్మాణ పనులు ఎవరికి అప్పగించారనే అంశంపై జ్యుడీషియల్ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. 2019లో రూ.2.65 లక్షల కోట్ల అప్పులు వున్న రాష్ట్రంలో ఇప్పుడు రూ.14 లక్షల కోట్లకు పెరిగిందని అంటున్నారని, ఈ పెరిగిన అప్పులతో ఏఏ అభివృద్ధి పనులు చేపట్టారో శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు.

'మద్యం అక్రమాల'పై ముమ్మరంగా విచారణ

- పై అధికారుల అనుమతి లేకుండానే నిర్ణయాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం అక్రమాలపై సిఐడి విచారణను ముమ్మరం చేసింది. అప్పట్లో ఎపి బేవరేజెస్ కార్పొరేషన్ ఎమ్‌డిగా, డిస్టిలరీల కమిషనర్‌గా పనిచేసిన వాసుదేవ రెడ్డిపై తవ్వేకొద్ది అక్రమాలు వెలుగులోకి వస్తున్నట్లు సమాచారం. ఎపి బేవరేజెస్ కార్పొరేషన్, డిస్టిలరీల విధాన నిర్ణయాలను ఉన్నతాధికారుల అనుమతితోనే అమలు చేయాల్సి వుండగా వాసుదేవరెడ్డి దానికి భిన్నంగా వ్యవహరించినట్లు చెబుతున్నారు. ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కమిషనర్‌లకు ఫైళ్లు పంపకుండా అనేక నిర్ణయాలను ఆయన తీసుకున్నట్లు సిఐడి విచారణలో తేలినట్లు సమాచారం. దీనిని ప్రశ్నించిన కొందరు ఉన్నతాధికారులను కూడా ఆయన బెదిరించినట్లు చెబుతున్నారు. ఒకే రకమైన బ్రాండ్ మద్యాన్ని తెలంగాణ కంటే అధిక ధరకు కొనుగోలు చేసినట్టు సిఐడి విచారణలో గుర్తించింది. బినామీ పేర్లతో కొన్ని డిస్టిలరీ వ్యాపారాల్లోకి ఆయన నేరుగా దొరబడినట్లు కూడా చెబుతున్నారు. 2014-2019 మధ్యలో తక్కువ రేటు ఉన్న మద్యం బ్రాండ్‌లు 32 అందుబాటులో ఉంటే వాటిలో కేవలం రెండింటిని మాత్రమే కొనసాగించారు. వాటిని కూడా అధిక ధరలకు విక్రయించినట్లు విచారణలో గుర్తించారు. కొన్ని ప్రీమియం బ్రాండ్‌ల పేర్లతో కొత్త బ్రాండ్‌లు తెచ్చి అమ్మకాలను కొనసాగించినట్లు గుర్తించారు. రాష్ట్రంలో 2019 నాటికి వున్న ప్రముఖ డిస్టిలరీలను సబ్ లీజుల పేరుతో వైసిపి నాయకులకు కట్టబెట్టేలా వాసుదేవరెడ్డి చర్యలు తీసుకున్నట్లు ఆరోపణలు వున్నాయి. అలా హస్తగతం చేసుకున్న డిస్టిలరీల నుంచే 65 శాతం మేర వాసుదేవరెడ్డి మద్యం కొనుగోళ్లు చేశారని సిఐడి గుర్తించింది. అప్పుల చెల్లింపుల కోసం మద్యం ఆదాయాన్ని, ఎపి స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు రూ14,276 కోట్లు మళ్లించినట్లు సిఐడి గుర్తించింది.

మా పాప మాకు కావాలి

- మంత్రులు ఫరూక్, బిసి జనార్ధన్‌ను నిలదీసిన బాలిక తల్లిదండ్రులు
- రూ.10 లక్షల పరిహారం అందజేత

ప్రజాశక్తి-పగిడ్యాల (నంద్యాల)

'మా పాప మాకు కావాలి..' అని మంత్రులు ఫరూక్, బిసి జనార్ధన్‌ను నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ఎల్లాల గ్రామంలో అత్యాచారం, హత్యకు గురైన బాలిక తల్లిదండ్రులు నిలదీశారు. 'మా బాలిక ఉందో లేదో తెలియడం లేదు. కనీసం మృతదేహమైనా అప్పజెప్పండి. దహన సంస్కారాలు చేసుకుంటాం' అని వారి ఎదుట కన్నీరు మున్నీరుగా విలపించారు. బాలిక కుటుంబ సభ్యులను శుక్రవారం మంత్రులు ఫరూక్, బిసి జనార్ధన్ రెడ్డి పరామర్శించారు. రూ. పదిలక్షల పరిహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాలిక ఆచూకీ లభించకపో వడం వెనుక నిందితుల కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందన్నారు. బాధిత కుటుంబానికి నిత్యం అందుబాటులో ఉంటామని, న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి ఇల్లు కట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజకుమారిని మంత్రులు ఆదేశించారు. నంద్యాల ఎంపి శబరి మాట్లాడు తూ..పాప ఆచూకీ దొరికేంత వరకూ ముచ్చు మర్రి వదిలిపెట్టనని, నిందితులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్‌పి అధిరాజ్ సింగ్ రాణా, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, డిఎస్‌పి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాసంతి కేసును సిబిఐకి అప్పచెప్పాలి : సిపిఎం

గత 13 రోజుల నుంచి బాలిక ఆచూకీ లభ్యం కాలేదని, బాలిక ఆచూకీ కనిపెట్టడంలో పోలీసులు విఫలం చెందారని, ఈ కేసును సిబిఐకి అప్పజెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు ఫక్కీర్ సాహెబ్, కె. భాస్కర్ రెడ్డి, బెస్తరాజు, గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రులు ఫరూక్‌కు, బిసి జనార్ధన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తుండగా... 'మీరు చెప్తే వినాలా..మాకు అన్నీ తెలుసులే.. మీరు చెప్పాల్సిన అవసరం లేదు..' అని మంత్రి ఫరూక్ అనడంతో నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. మంత్రి జనార్ధన్ కలగజేసుకొని ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామన్నారు. బాధిత కుటుంబానికి రూ.25 లక్షలు, ఐదెకరాల భూమి, కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొమ్ము వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, మద్దమ్మ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ రంగంలోకి నో ఎంట్రీ

- కార్పొరేట్ల ప్రవేశంపై ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్

ముంబయి : కార్పొరేట్లు, వ్యాపారస్తులను బ్యాంకింగ్ రంగంలోకి అనుమతించే యోచన లేదని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. శుక్రవారం ముంబయిలో ఫైనాన్సియల్ ఎక్స్‌ప్రెస్ నిర్వహించిన ఓ సమావేశంలో శక్తికాంత మాట్లాడుతూ.. ప్రస్తుతం బ్యాంకులను ప్రోత్సహించేందుకు వ్యాపార సంస్థలను అనుమతించే ప్రణాళిక రిజర్వ్ బ్యాంక్ వద్ద లేదన్నారు. ఈ రంగంలోకి కార్పొరేట్ సంస్థలను అనుమతించడం వల్ల వడ్డీ రిస్కులు, సంబంధిత పార్టీ లావాదేవీల్లో లోపాలు నెలకొనే అవకాశం ఉందన్నారు. పదేళ్ల క్రితం పలు సంస్థలు బ్యాంకింగ్ లైసెన్స్‌ల కోసం దరఖాస్తులు చేసు కోగా.. ఆర్‌బిఐ అనుమ తులను నిరాకరిం చింది. ప్రస్తుత సమయం లో కార్పొ రేట్లకు బ్యాంకింగ్ లైసెన్స్‌లు ఇచ్చే ఆలోచన లేదని ఓ ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. "బ్యాంకులు ఇతర వ్యాపారాల కంటే భిన్నమైనవి. ఇప్పటి వరకు ఉన్న ప్రపంచ అనుభవాల ప్రకారం.. వ్యాపార సంస్థలను అనుమతించినట్లయితే వాటి ఆసక్తులు, సంబంధిత పార్టీ లావాదేవీలకు సంబంధించిన సమస్యల సంభావ్య వైరుధ్యాలను ఎదుర్కోవాల్సి వస్తుంది." అని దాస్ అన్నారు.

భారత్‌లో బ్యాంక్‌ల జాతీయికరణకు ముందు.. 1960 చివరి దశకంలో బ్యాంకింగ్ రంగంలోని వ్యాపార సంస్థల అనేక అనుభవాలు ఉన్నాయ న్నారు. సంబంధిత సంస్థ లావాదేవీలను పర్యవేక్షించ డం లేదా నియంత్రించడం, నిరోధించడం చాలా కష్టమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనుభవం కూడా ఇదేనన్నారు. ఇందులో ఎక్కువగా నష్టాలు ఉంటాయన్నారు. ఆర్థిక వ్యవస్థ వద్ధి చెందడానికి వనరులు అవసరం.. అయితే ఆ ఆకాంక్షలను సాధించడానికి మరిన్ని బ్యాంకులు అవసరం లేదన్నారు. భారత్‌కు కావలసింది బ్యాంకుల సంఖ్యలో విస్తరణ కాదన్నారు. దేశానికి మంచి బ్యాంకులు, ఆరోగ్యకరమైన బ్యాంకులు, సుపరిపాలన ఉన్న బ్యాంకులు అవసరమన్నారు. విత్త సంస్థలు ప్రస్తుత సాంకేతికత ద్వారా దేశ వ్యాప్తంగా పొదుపులను సమీకరించగలవని, రుణాల అవసరాలను తీర్చగలవని భావిస్తున్నామన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎస్ఎంఇ శిక్షణ కేంద్రాలు : మంత్రి కొండపల్లి

ప్రజాశక్తి - అచ్యుతాపురం, ఉక్కునగరం విలేకరులు

రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎస్ఎంఇ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు పరిశీలన జరుపుతున్నామని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో ఉన్న ఎంఎస్ఎంఇ శిక్షణా కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు ఈ సందర్భంగా కార్మికులతోనూ, ఉద్యోగులతోనూ, అక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులతోనూ సమావేశమయ్యారు. ఎంఎస్ఎంఇ శిక్షణా కేంద్రం పనితీరును సమీక్షించారు. విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేశవ్యాప్తంగా 15 ఎంఎస్ఎంఇ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిలో ఒకటి అచ్యుతాపురంలో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఆ శిక్షణా కేంద్రం పనితీరు అద్భుతంగా ఉందని కొనియాడారు. ప్రస్తుతం మూడు వేల మంది శిక్షణ పొందుతున్నారని, ఆ సంఖ్యను ఐదు వేలకు పెంచాలని చూస్తున్నామని తెలిపారు. శిక్షణ పొందిన వారికి ఉపాధి అవకాశాలు చూపుతామన్నారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా ఉక్కు నగరం పరిధిలో ఉన్న ఎపి మెడ్ టెక్ జోన్‌నూ మంత్రి శ్రీనివాస్ సందర్శించారు. అక్కడ వివిధ కంపెనీల ఆపరేషన్స్ ప్రక్రియలను పరిశీలించారు. వైద్య పరికరాల తయారీకి సంబంధించిన వివిధ కంపెనీలను సందర్శించిన ఆయన వివిధ కంపెనీల సిఇఒలతో భేటీ అయ్యారు. ఆయన వెంట విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల పరిశ్రమల శాఖల అధికారులు గణపతి, శ్రీధర్ ఉన్నారు.

మార్కెట్లకు బడ్జెట్ భయాలు

- సెన్సెక్స్ 739 పాయింట్ల పతనం
- రూ.8 లక్షల కోట్ల సంపద ఆవిరి

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లలో బడ్జెట్ భయాలు నెలకొన్నాయి. వచ్చే వారం బడ్జెట్ నేపథ్యంలో పరిస్థితులు ప్రతికూలంగా ఉండొచ్చనే అంచనాల్లో ఇన్వెస్టర్లు ముందు జాగ్రత్తగా వారాంతం సెషన్‌లో భారీగా అమ్మకాలకు దిగారు. దీంతో ఒక్క పూటలోనే రూ.8 లక్షల కోట్ల సంపద ఆవిరయ్యింది. కేంద్రం ప్రభుత్వం ఈ నెల 23న బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. శుక్రవారం నాడు సూచీలు ఉదయం లాభాల్లో ప్రారంభమైనప్పటికీ.. కాసేపట్లోనే క్రమంగా నష్టాల్లోకి జారుకున్నాయి. అన్ని ప్రధాన సూచీల్లో అమ్మకాల ఒత్తిడి చోటు చేసుకోవడంతో బిఎస్ఇ సెన్సెక్స్ 738.81 పాయింట్లు పతనమై 80,604.65కు పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 270 పాయింట్లు కోల్పోయి 24,530 వద్ద ముగిసింది. సెన్సెక్స్-30లో 26 సూచీలు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. ఇన్ఫోసిస్, ఐటిసి, ఏషియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్ స్టాక్స్ మాత్రమే లాభపడ్డాయి. బిఎస్ఇ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.454.4 లక్షల కోట్ల నుంచి రూ.446.4 లక్షల కోట్లకు తగ్గింది. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు 2.2 శాతం చొప్పున నష్టపోయాయి. నిఫ్టీలో అన్ని రంగాలు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. లోహ సూచీ అధికంగా 4 శాతం నష్టపోగా.. రియాల్టీ 2.66 శాతం, ఆటో 2.4 శాతం చొప్పున విలువ కోల్పోయాయి.

రిలయన్స్‌కు రూ.15,138 కోట్ల లాభాలు

ముంబయి : ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 2024 జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 15,138 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలోని రూ.16,011 కోట్ల లాభాలతో పోల్చితే 5 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. కాగా.. కంపెనీ రెవెన్యూ 12 శాతం పెరిగి రూ.2.36 లక్షల కోట్లకు చేరింది. గడిచిన జూన్ త్రైమాసికంలో రిలయన్స్ జియో రెవెన్యూ 13 శాతం పెరిగి రూ.29.449 కోట్లకు చేరింది. కంపెనీ నికర లాభాలు 12 శాతం వృద్ధితో రూ.5,698 కోట్లుగా నమోదయ్యాయి. క్రితం మూడు మాసాల్లో కొత్తగా 80 లక్షల మంది వినియోగదారులు జోడించబడ్డారని ఆ సంస్థ తెలిపింది. ప్రతీ వినియోగదారుడి నుంచి సగటు రాబడి రూ.181.7గా నమోదయ్యింది.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.08/VMC/CDB/2024-25, Dt.19-07-2024

Repairs, Tankers, Man Mazdoor, Ferric Alum, Roads, HDPE, Water supply, UGD lines, outfall drains, sewer pumping main, Pipeline leakage,SCADA Systems, O&M of Sweeper Machines (Total 55 works)- Est. Amount.996.88 Lakhs.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen @ www.tender.apeprocurement.gov.in. Offline tender RFP can be seen @ http://www.ourvmc.org/engg/gentenders.asp from dt.16.07.2024

S/d-
For COMMISSIONER

BRIDGE AND ROOF COMPANY (INDIA) LTD.
(A GOVERNMENT OF INDIA ENTERPRISES)
CIN No. U27310WB1920GOI003601
ADVT. REF. NO.: BANDR/AD/EMPNT/2024-25

Bridge And Roof Co. (India) Limited, a Schedule B / Mini Ratna (Category-I), Central Public Sector Enterprise (CPSE) under the Ministry of Heavy Industries, Government of India, having Annual turnover of Rs. 4200 Crore (approx.) is inviting application from the eligible Advocates (as per The Advocates Act, 1961) for empanelment for handling various court cases pertaining to the Company in India. For details, please log into www.bridgeroof.co.in ➡ Tender Section within the prescribed time period as mentioned there.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, విజయవాడ జోనల్ ఆఫీస్, 1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డి.నెం.59ఎ-21-7/3, హైస్కూల్ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007.

టెండర్ నోటీసు

బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీతో నమోదుచేసుకున్న సర్టిఫైడ్ ఎలక్ట్రికల్ ఎనర్జీ ఆడిటర్ నుండి "ఆంధ్రప్రదేశ్ లోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఆవరణలలో ఎలక్ట్రికల్ ఆడిట్" కొరకు రెండు బిడ్ ఫార్మాట్‌లో (టెక్నికల్ & ఫైనాన్షియల్) సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి. వివరణాత్మక టెండర్ నోటీసు, దరఖాస్తు యొక్క సూచించిన ఫార్మాట్‌లు, అర్హత ప్రమాణాలు, పని పరిధి, చెల్లింపు నిబంధనలు మరియు ఇతర నిబంధనలు మరియు షరతులు RFPలో నిర్దేశించబడ్డాయి, బ్యాంక్ వెబ్‌సైట్ www.bankofmaharashtra.in లో "టెండరు" విభాగము క్రింద ఈ టెండరు ప్రకటనతో పాటుగా RFPని డౌన్‌లోడ్ చేసుకొనగలరు.

టెండర్ జారీచేయు తేది	20-07-2024
బిడ్ సమర్పించుటకు ఆఖరు తేది	05-08-2024
టెండర్ తెరచు తేది (టెక్నికల్ బిడ్)	07-08-2024

కాపుగ అనుక్తి కలిగియున్న పార్టీలు / వ్యక్తులు బ్యాంక్ యొక్క సంబంధిత నమూన దరఖాస్తు ద్వారా వారి ఆఫరును "టెక్నికల్ బిడ్" మరియు "కమర్షియల్ బిడ్"గా తెలియజేసి రెండు విడివిడిగా కనిష్ట్ కవర్ల యందు ఉంచి, కవరుపై "టెక్నికల్ బిడ్" / కమర్షియల్ బిడ్"గా పేర్కొని, జోనల్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, 1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డి.నెం. 59ఎ-21-7/3, హైస్కూల్ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007 వారి కార్యాలయము నందు తేది.05-08-2024, సాయంత్రం గం. 5.00 లోగా సమర్పించవలసినదిగా కోరుచున్నాము. కారణం ఏదైనప్పటికీని తెలియచేయు అవసరం లేకుండా ఏ ఆఫరునైనా రద్దు/ తిరస్కరించు పూర్తి అధికారము / హక్కు బ్యాంక్ వారు కలిగియున్నారు. అదనపు వివరముల కొరకు gad_vjd@mahabank.co.in, ritc_vjd@mahabank.co.in లేదా ఫోన్: 9960620210 & 7013388468 సంప్రదించగలరు.

తేది: 19-07-2024, ప్రదేశము: విజయవాడ సం/- జోనల్ మేనేజర్, విజయవాడ జోన్

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015.
రీజనల్ ఆఫీసు: 54-20-10/1ఎ, 3వ అంతస్తు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, మెయిన్ రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008, ఆం.ప్ర.

అనుబంధం-4 స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారి, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ నం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసు జారీచేసి, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలను/హామీదారులును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీత/హామీదారులు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు/ హామీదారులకు తెలియజేయునది ఏమనగా, క్రింది సంతకందారు ఈ సదరు రూల్స్ యొక్కరూలు 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని భౌతికంగా స్వాధీనంచేసుకున్నారు.

దరకాస్తు నం. రుణగ్రహీతలు& సహ-రుణగ్రహీత పేరు& చిరునామా	పూర్తి బకాయి మొత్తాలు& తేది	డిమాండ్ నోటీసు తేది	భౌతిక స్వాధీనం తేది
1. శ్రీమతి సాయి కుమారి వెనెగల్ల, భర్త వెనెగల్ల సూరి బాబు, రుణగ్రహ